క్లుప్తంగా

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా మహేందర్

షాబాద్: బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా కూతురు మహేందర్‌ను నియమించినట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాదీశ్ అన్నారు. గురువారం నగరంలోని బీజేవైఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని మాచన్‌పల్లి గ్రామానికి చెందిన కూతురు మహేందర్‌ను నియమించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డిలకు మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

బీజేవైఎం అసెంబ్లీ ఇన్‌చార్జిగా పుట్నాల సాయికుమార్

షాద్‌నగర్ రూరల్: బీజేవైఎం షాద్‌నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా పుట్నాల సాయికుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం గురువారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. యువమోర్చా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని సాయికుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి ప్రచారం చేస్తానన్నారు. పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆ పరిశ్రమలపై చర్యలు తీసుకోండి



చేగూరు రోడ్డులో కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఓ పరిశ్రమ

నందిగామ: రాత్రనక.. పగలనక.. నిరంతరంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల నాయకుడు జంగిలి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చేగూరు రోడ్డులో ఉన్న కొన్ని పరిశ్రమలు నిరంతరంగా నల్లటి పొగను వదులుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. నల్లటి పొగతో స్థానికంగా ఉన్న రైతులతో పాటు, రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి విచక్షణా రహితంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఆయా పరిశ్రమలపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న సత్యనారాయణ

కొత్తూరు: యువత, విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఎమ్మె సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని ఎస్‌బీపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన పీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో పోలీసు, ఆర్మీతో పాటు పలు రంగాల్లో సులువుగా ఉపాధి సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్టు సభ్యులకు ఆయన సొంతంగా నగదు, షీల్డ్‌లను బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు వడ్డె బాలయ్య, నర్సింహ్మా, కడాల శ్రీశైలం, మెండె కృష్ణ, శ్రీను, టోర్నమెంట్ నిర్వాహకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

తుంగకుంట చెరువును కాపాడండి

నందిగామ: మండల పరిధిలోని మేకగూడ శివారులో ఉన్న తుంగకుంట చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ పాండు రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన నందిగామలో గురువారం ఆయన మాట్లాడుతూ.. తుంగకుంట విస్తీర్ణం 9 ఎకరాల 28 గుంటలుగా ప్రభుత్వ రికార్డులో ఉందని, కానీ ప్రస్తుతం అక్కడ సుమారు 4 ఎకరాలు మాత్రమే మిగిలిందని ఆరోపించారు. ఆ కుంటలో నుంచి కొంత భాగం రోడ్డు వేయగా, మిగిలిన భాగంలో స్థానిక పరిశ్రమల వ్యర్థాలు పారవేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి తుంగ కుంటను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుంగ కుంట నిండా నీరు ఉన్నట్లయితే సమీపంలోని వ్యవసాయ బోర్లలో నీరు పుష్కలంగా ఉంటుందని, దీంతో వ్యవసాయదారులకు నీటి ఎద్దడి లేకుండా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఏళ్లు గడిచినా..

- అసంపూర్తిగా ఎంపీడీఓ భవన నిర్మాణం
- అర్థంతరంగా నిలిచిపోయిన పనులు
- దాతల కోసం ఎదురుచూపులు



బేస్‌మెట్‌లోనే నిలిచిపోయిన ఎంపీడీఓ భవన నిర్మాణం

నందిగామ: నూతనంగా ఏర్పడిన నందిగామ మండల కేంద్రంలో ఎంపీడీఓ భవనాన్ని నిర్మించేందుకు దాతలు ముందుకు రావడం శుభసూచికం, స్థానికంగా ఉన్న రెండు పరిశ్రమలు, ఓ ట్రస్టు వారు భవన నిర్మాణానికి ముందుకొచ్చారు. వారి సహకారంతో త్వరలోనే ఎంపీడీఓ భవనం పూర్తవుతోంది. ఇదీ స్థానిక ఎంపీ మన్నే శ్రీనివాస్‌రెడ్డి, అప్పటి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన రోజు అన్న మాటలివి. కానీ భూమిపూజ నిర్వహించి సుమారు నాలుగేళ్లు కావొస్తున్నా దాతలు దయచూపలేకపోవడంతో భవన నిర్మాణ పనులు బేస్‌మెంట్ లెవల్ వరకు వచ్చి అర్థంతరంగా నిలిచిపోయాయి.

రాష్ట్ర ప్రభుత్వం నూతన మండలాలలను ఏర్పాటు చేసిన సమయంలో కొత్తూరు నుంచి 8 గ్రామ పంచాయితీలను విడదీసి కొత్తగా నందిగామ మండలాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటులో భాగంగా 8 గ్రామ పంచాయితీలలోని అనుబంధ గ్రామాలు, తండాలను విడదీసి మరో 10 నూతన గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేసింది. దీంతో నందిగామ మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. నూతనంగా మండలం ఏర్పాటైనా సుమారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్పట్లో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో పాటు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు నూతనంగా ఎంపీడీఓ భవనాన్ని నిర్మించాలని సంకల్పించారు. అంతలోనే స్థానికంగా ఉన్న పారిశ్రామికవేత్తలను సంప్రదించగా రెండు పరిశ్రమలు, ఓ ట్రస్టు నిర్వాహకుడు ఎంపీడీఓ భవన నిర్మాణానికి ముందుకొచ్చారు. దీంతో స్థానిక రెవెన్యూ అధికారులు నందిగామలో పాత జాతీయ రహదారి పక్కన గల ప్రభుత్వ భూమిలో 20 గుంటల భూమిని ఎంపీడీఓ కార్యాలయానికి కేటాయించారు. 2020 జూన్ 10వ తేదీన ఎంపీ, ఎమ్మెల్యేలు ఎంపీడీఓ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎంపీపీ ప్రియాంక తమ సొంత డబ్బుతో బేస్‌మెంట్ వరకు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనుల వేగం చూసి త్వరలోనే ఎంపీడీఓ భవన నిర్మాణం పూర్తవుతోందని అందరు భావించారు. కానీ దాతలు ఏ మాత్రం పట్టించుకోలేకపోవడంతో మూడేళ్లుగా పనులు ఎక్కడికక్కడే అర్థంతరంగా నిలిచిపోయాయి.

ఇరుకు గదులతో ఇబ్బందులు..

ప్రస్తుతం కొనసాగుతున్న ఎంపీడీఓ భవనం ఇరుకు గదులతో ఉండటంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు కార్యాలయానికి వస్తే నిల్చునేందుకు కూడా వీలులేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. జెండా వందనం రోజైనా జెండా ఎగురవేసేందుకు వీలులేని పరిస్థితి ఉంది. దీంతో పాటు మండల సమావేశాలను నిర్వహించేందుకు జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణను వినియోగిస్తున్నారు.

దాతలు దయ చూపరూ..

ఎంపీడీఓ భవన నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలు కొంచెం దయ చూపినట్లయితే త్వరలోనే భవన నిర్మాణం పూర్తవుతోందని మండల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా దాతలు దయచూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

త్వరలోనే పనులు ప్రారంభిస్తాం



అర్థంతరంగా నిలిచిపోయిన పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో త్వరలో ప్రారంభిస్తాం. దాతలు ముందుకు రావడంతోనే అప్పట్లో పనులు ప్రారంభించాం. కానీ వారు కేవలం మాట ఇచ్చి చేతులు దులుపుకున్నారు. భవన నిర్మాణాన్ని త్వరలో పూర్తిచేయించేందుకు కృషి చేస్తాం.

–మంచనపల్లి ప్రియాంక, ఎంపీపీ, నందిగామ

బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఆ పార్టీ పార్లమెంట్ కో–కన్వీనర్ నర్సింహాగౌడ్

షాద్‌నగర్: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పార్లమెంట్ కో–కన్వీనర్ నర్సింహాగౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నుంచి పార్టీ నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వాహనాల ర్యాలీని పార్టీ నర్సింహాగౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో నాయకులు విజయ్ భాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, వెంకట్‌రాములు, లష్కర్ నాయక్, దొడల వెంకటేశ్, మాణిక్యం, మోహన్‌సింగ్, మంగలి రమేష్, నర్సింహాయాదవ్, వెంకనోళ్ళ వెంకటేశ్, నర్సింహా తదితరులు ఉన్నారు.



మహబూబ్‌నగర్‌కు వెళ్తున్న నాయకులు

కేశంపేట: కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని మండల అధ్యక్షుడు రఘురాంగౌడ్ అన్నారు. డీకే అరుణ ఎంపీ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ వేస్తుండడంతో మండల కేంద్రం నుంచి బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నర్సింహాయాదవ్, శివాజీ, శ్రీనివాసులు, రంగారెడ్డి ఉన్నారు.

ఫైర్ సేఫ్టీ పరికరాలు తప్పనిసరి

చేవెళ్ల అగ్నిమాపక కేంద్రం అధికారి భిక్షపతి

చేవెళ్ల: కంపెనీలలో తప్పనిసరిగా నిబంధనల ప్రకారం ఫైర్‌సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని చేవెళ్ల ఫైర్‌స్టేషన్ అధికారి భిక్షపతి యాజమనులకు సూచించారు. మండలంలోని అనెక్స్ గ్లాస్ కంపెనీ వద్ద అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పెట్రోల్ బంక్‌లు, కంపెనీల వద్ద జరిగే అగ్నిప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన కల్పించటంతో పాటు వాటిని చేసి చూపించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వాటిని నివారించేందుకు తగిన పనిముట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు. భారీ ప్రమాదాలు జరిగిన వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. అగ్నిప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్లు, కరప్రతాలను కంపెనీలోని కార్మికులకు, సిబ్బందికి, ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది దుర్గాదాస్, ఖాజా, ప్రశాంత్‌కుమార్, సురేందర్, గోపాల్, శివుడు, కంపెనీ ప్రతినిధులు, కార్మికులు తదితరులు ఉన్నారు.



చేవెళ్లలో అనెక్స్ గ్లాస్ ప్రైవేటు కంపెనీ వద్ద అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

దాతల సహకారం మరువలేనిది



బోరును ప్రారంభిస్తున్న కౌన్సిల్ చంద్రమౌళి, దాతలు, నాయకులు

చేవెళ్ల: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో దాతలు అందించే సహకారం మరువలేనిదని శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ చంద్రమౌళి అన్నారు. మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీలో గురువారం దాత గున్నాల కృష్ణారెడ్డి తాగునీటి కోసం బోరువేయించగా, సంకేపల్లి నర్సింలు బోర్ మోటార్ అందజేశారు. ఈ బోరును కౌన్సిలర్ చంద్రమౌళి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో నీటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. అనంతరం దాతలను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాత ప్రవీణ్‌కుమార్, పాండు రంగారెడ్డి, కాలనీ అధ్యక్షుడు రాంచందర్, కార్యదర్శి సంజీవరావు, లక్ష్మయ్య, బాబు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

మాజీ ఎంపీపీ అనిత

మొయినాబాద్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానవుడి మనుగడకు ప్రశాంతత కలుగుతుందని మొయినాబాద్ మాజీ ఎంపీపీ ముదిగొండ అనిత శ్రీహరియాదవ్ అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలో గల సాయిబాబా దేవాలయ 5వ వార్షికోత్సవాన్ని వేదపండితులు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శ్రీహరియాదవ్‌లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో గణపతి హోమం, గణపతి పూజతో పూజలు ప్రారంభించి సాయిబాబాకు నూతన వస్త్రాలు, పూలు, పండ్లు సమర్పించి మహా మంగళహారతి సమర్పించారు. విచ్చేసిన భక్తులకు స్వామివారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



మహామంగళహారతి సమర్పిస్తున్న అనితశ్రీహరియాదవ్, వేదపండితులు

ప్రతి గురువారం హిమాయత్‌నగర్‌లో సాయిబాబా మందిరానికి చుట్టుపక్క ప్రాంతాల భక్తులు ఎంతో మంది రావడం అభినందనీయమన్నారు. 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిన్న మంగళారం ఎంపీటీసీ మల్లేశ్, భక్తులు పాల్గొన్నారు.

లోఓల్టేజీ సమస్యకు పరిష్కారం



మరమ్మతులు చేయిస్తున్న ఏఈ రాజేశ్

సాక్షి ఎఫెక్ట్..

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని జీవన్‌గూడ గ్రామంలో 'లోఓల్టేజీ సమస్య తీరేదెప్పుడో' అని సాక్షిలో బుధవారం ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. మండల ఏఈ రాజేశ్ గురువారం లైన్‌మెన్, విద్యుత్ సిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లోఓల్టేజీ సమస్య ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలు, విద్యుత్ తీగలపై వేలాడుతున్న కొమ్మలను తొలగించారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు నిర్వహించి విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగే విధంగా చేశారు. అనంతరం ఏఈ మాట్లాడుతూ.. జీవన్‌గూడలో 75కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఈ గ్రామానికి ప్రస్తుతం సరిపోతుందని ఆయన అన్నారు. వివిధ కారణాలతో కరెంటు హెచ్చుతగ్గులు జరిగాయన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

ప్రతీ ఓటరును కలవాలి

కొందుర్గు: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రతీ ఓటరును కలవాలని జిల్లేడ్ చౌదరిగూడ కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కావలి రాజు సూచించారు. గురువారం చౌదరిగూడలో కాంగ్రెస్ ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో పేదలకు న్యాయం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయ భూములు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, శివకుమార్, వీరన్న, కృష్ణయ్య, జంగయ్య, నీలయ్య, చంద్రయ్య, చెన్నయ్య, ఆంజనేయులు, నర్సింలు, శివ, మహేందర్ పాల్గొన్నారు.

పండగలు మత సామరస్యానికి ప్రతీక



విరాళం అందిస్తున్న మహ్మద్ ఆసిఫ్

చేవెళ్ల: గ్రామాల్లో ప్రజలు జరుపుకునే ఏ పండగలైనా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ ఆసిఫ్ అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు గురువారం మహ్మద్ ఆసిఫ్ 63వేల రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా మహ్మద్ ఆసిఫ్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

షాబాద్: కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నసోలీపేట్ గ్రామంలో గల శివాలయంలో పూజలు చేశారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేందుకు, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి కార్యకర్త, నాయకుడు కేవలం 25 రోజులు కష్టపడి పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. దేశాన్ని మతోన్మాద ముసుగులో దోచుకుంటున్న పార్టీకి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి, షాబాద్ మండల అధ్యక్షుడు చంద్రశేకర్, ఎంపీటీసీలు జయమ్మవెంకట్‌రెడ్డి, చెన్నయ్య, మాజీ సర్పంచ్‌లు జనార్దన్‌రెడ్డి, మంగలి చెన్నయ్య, ఖాజామియా పటేల్, బుచ్చయ్య, మహేందర్‌గౌడ్, నర్సింహులు, తమ్మలి రవీందర్, నాయకులు చేవెళ్ల స్వామి, కుద్దూస్, శ్రీరాంరెడ్డి, జంగయ్య, సుభాష్‌రెడ్డి, శేఖర్, కిషోర్ నాయక్, శ్రీనివాస్, శ్రీరాములు, వెంకట్‌రెడ్డి, రమేశ్, కృష్ణారెడ్డి, నరసింహా, ప్రభాకర్ రెడ్డి, రవీందర్, వెంకట్‌రెడ్డి, కిరణ్, నవీన, యాదయ్య, గోపాల్, ఆంజనేయులు, దశరథ్, దేవేందర్‌రెడ్డి, హరికిషన్‌రెడ్డి తదితరులున్నారు.



శివాలయంలో పూజలు చేస్తున్న భీంభరత్, మధుసూదన్‌రెడ్డి, తదితరులు

రంజిత్‌రెడ్డిని గెలిపించుకుందాం

టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్

మొయినాబాద్‌రూరల్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీమ్‌భరత్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ అన్నా, అక్క, చెల్లె, తమ్ముడు, అవ్వ, తాత చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన అనంతరం చిన్నమంగళారం చౌరస్తాలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివద్ధి సాధ్యమని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ పదేళ్ల పాలన, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయి ఉన్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు మోత్కుపల్లి రాములు, జిల్లా మత్స్యకార సంఘం చైర్మన్ మహేందర్‌ముదిరాజ్, మండల అధ్యక్షులు మాణయ్య, సంజీవరెడ్డి, దేవరంపల్లి మహేందర్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దర్శన్, భీమ్‌భరత్

మొయినాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షాపులు, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరి సతీష్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కండిక రమేశ్, మాజీ ఉపసర్పంచ్ రాజేష్‌గౌడ్, నాయకులు కీసరి సంజీవరెడ్డి, రాజు, గణేష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, నయీం, వినోద్ పాల్గొన్నారు.

చేవెళ్లలో కాంగ్రెస్ విజయం ఖాయం

నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల: ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం ఖాయమని అ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన బీంభరత్, ఎన్నికల ఇన్‌చార్జి చింపుల సత్యనారాయణరెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని రావుపల్లి, శంకర్‌పల్లి మండలంలోని మీర్జాగూడ, ఇంద్రారెడ్డినగర్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లిలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నాయకులు పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతిభీంభరత్, మహిళా నాయకురాళ్లు సమత, సరితారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శైలజ, రాంచంద్రయ్యగౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డైరెక్టర్ నరేందర్, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



రావుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

డ్యాన్స్ అకాడమీ ఏర్పాటు హర్షణీయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



డ్యాన్స్ అకాడమీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: విద్యార్థులు, యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా డ్యాన్స్ అకాడమీని ఏర్పాటు చేయడం హర్షణీయమని, ప్రతి ఒక్కరూ కళలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో పట్టణానికి చెందిన స్వాతి, అభిలాష్ నటరాజన్‌లు ఏర్పాటు చేసిన డ్యాన్స్ అకాడమీని గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి సెలవులను వృథా చేయకుండా కళలను నేర్చుకోవాలని, డ్యాన్స్ చేయడం ద్వారా శరీరం ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, ముబారక్, బస్వం, రాజు, ప్రిన్సిపాల్ స్వాతి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

షాద్‌నగర్ నూతన బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, విజయ్ భాస్కర్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి నరేంద్రనాథ్, ట్రెజరర్ రాఘవేంద్రచారి, శ్రీశైలం, నర్సింహ్మా, ఖలీల్, ఒగ్గు బాలప్రసాద్, ఖాజాఫరీద్, విజయ్‌భాస్కర్ తదితరులు ఉన్నారు.

నీటిని వృథా చేస్తే చర్యలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ బాలాజీ

కొత్తూరు: ప్రస్తుతం తీవ్రమైన ఎండల కారణంగా మున్సిపాలిటీలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్ బాలాజీ అన్నారు. గురువారం ఆయన మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బంది, వార్డు సభ్యులు, అధికారులతో నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నీటి కొరత కారణంగా ప్రజలు, వ్యాపారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ప్రభుత్వ కుళాయిల నుంచి నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రజలు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కుళాయిల నుంచి నీటిని వృథా చేస్తే అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. నీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు తమ ఇంటి ఆవరణలో ఇంకుడుగుంతలు నిర్మించుకుంటే చాలా వరకు ప్రయోజనం ఉంటుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతానికి డిమాండ్‌కు తగ్గట్లుగా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఏ వార్డులోనైనా నీటి సరఫరాలో అంతరాయం ఉంటే కార్యాలయంలో, సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా ప్రజలు నీటి బిల్లులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు నరేశ్, భీమారాయుడు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అధికారులు, సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ బాలాజీ